క్లుప్తంగా

బీజేపీలో చేరిన మాజీ సర్పంచ్



వర్ని(చందూర్): బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి బాల్యమిత్రుడు, చందూరు మాజీ సర్పంచ్, సహకార సంఘం అధ్యక్షుడు పోశెట్టి బీజేపీలో మంగళవారం చేరారు. ఆయనతో పాటు మరో 200 మంది చందూరు మండలానికి చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు బీజేపీలో చేరారు. వీరికి బీజేపీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, లక్ష్మాపూర్ మాజీ ఎంపీటీసీ నర్సింహులు పాల్గొన్నారు.

పశువులను కాపాడుకోవాలి

వర్ని: ఎండాకాలంలో పశువుల సస్యరక్షణతో అధిక పాల ఉత్పత్తిని పొందవచ్చని జిల్లా పశు సంవర్ధక శాఖ జేడీ జగన్నాథ చారి అన్నారు. మండల కేంద్రంలో పశుసంవర్ధక, పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు ఎండాకాలంలో పశువుల సస్యరక్షణపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మండల పశు వైద్యాధికారి ఎస్ సతీశ్, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

రెంజల్: మండల కేంద్రంలో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి సుదర్శన్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో రెంజల్ మాజీ సర్పంచ్ చందూర్ సవిత, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిబాబాగౌడ్, ఆసాని అనిల్, పలు గ్రామాలకు చెందిన 50 మంది ఉన్నారు.

ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

వర్ని(మోస్రా): కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బీజేపీకి ఎన్నికల్లో వ్యతిరేకంగా ఓటు వేసి తగిన బుద్ధి చెప్పాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్ అన్నారు. మండలంలోని చింతకుంటలో బీడి కార్మికులతో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సుల్తాన్ సాయిలు, శ్రీను, పద్మ, గంగామణి, లక్ష్మి, సావిత్రి, సాబెరా, సుజాత పాల్గొన్నారు.

నాళేశ్వర్ వీడీసీ పెత్తనానికి చెక్

పలువురిపై కేసు నమోదు

నవీపేట: మండలంలోని నాళేశ్వర్ వీడీసీ పెత్తనంపై పోలీసులు మంగళవారం చర్యలు చేపట్టారు. నాళేశ్వర్ వాగులోని ఇసుకపై పెత్తనం పెంచుకున్న వీడీసీ ప్రతినిధులు అధికారులను సైతం పక్కన పెట్టారు. బినోలకు చెందిన పలువురు ఇంటి నిర్మాణానికి ఇసుక కావాలని రెవెన్యూ అధికారులకు డీడీలు చెల్లించి సోమవారం నాళేశ్వర్ వాగు నుంచి ఇసుకను తీసుకుని వస్తుండగా నాళేశ్వర్ వీడీసీ ప్రతినిధులు అడ్డుకున్నారు. తమ వాగు నుంచి ఇసుకను ఎలా తరలిస్తారని దౌర్జన్యం చలాయించారు. ట్రాక్టర్లను బలవంతంగా నాళేశ్వర్ గ్రామానికి తీసుకెళ్లి తమ ఆధీనంలో పెట్టుకున్నారు. అనుమతి ఉందని వదిలేయాలని తహసీల్దార్ నారాయణ వీడీసీ ప్రతినిధులకు వివరించినా వినలేదు. దీంతో తహసీల్దార్ నారాయణ పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ ఫిర్యాదు మేరకు నాళేశ్వర్ వీడీసీ ప్రతినిధులు కొందరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు.

నీటి ఎద్దడి లేకుండా చూడాలి

రుద్రూర్: వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కోటగిరి ఎంపీడీవో మనోహర్ రెడ్డి సూచించారు. కోటగిరి జీపీ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సమావేశంలో ఎంపీటీసీ కొట్టం మనోహర్ ఉన్నారు.

ప్రగతి పనుల తనిఖీ

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని మనఊరు–మనప్రగతి పనులను ఆర్మూర్ డీఎల్‌పీవో శివకృష్ణ మంగళవారం తనిఖీ చేశారు. శ్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, నర్సరీ, పలు పనులను పరిశీలించారు. నీటి సదుపాయం తదితర సౌకర్యాలను జీపీ కార్యదర్శి శాంతికుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎంఈవో సదాశివ్, సిబ్బంది ఉన్నారు.


సీహెచ్ కీర్తన (విజయ సాయి)


ధనుంజయ్ (విజయ సాయి)


ఎం సాత్విక (వంశీ హైస్కూల్)


సుమిత్ (వంశీ హైస్కూల్)


సమన్విత, (మాతృశ్రీ పాఠశాల)


లక్ష్మీనారాయణరెడ్డి, (మాతృశ్రీ పాఠశాల)


జె స్నేహ (ఇందూరు హైస్కూల్)


వేదాంత్ (ఇందూరు హైస్కూల్)


జాగృతి (ప్రజ్ఞ పాఠశాల)


ఉదయ్‌కిరణ్ (ప్రజ్ఞ పాఠశాల)

పదిలో సత్తాచాటిన విద్యార్థులు

- ప్రభుత్వ పాఠశాలలదే అధిక ఉత్తీర్ణత
- పలువురి అభినందన

సాలూర ప్రజ్ఞశ్రీ విద్యార్థుల ప్రతిభ


దాసరి సింధూజ (ప్రజ్ఞశ్రీ హైస్కూల్)


సాక్షి (ప్రజ్ఞశ్రీ హైస్కూల్)

బోధన్: సాలూర మండల కేంద్రంలోని ప్రజ్ఞశ్రీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించారు. దాసరి సింధూజ, సాక్షి, రాధిక, రోహిత్ 10 జీపీఏ సాధించగా సృజన, లిఖిత, సయ్యద్ హనియా తహ్రీన్, రాజేశ్వరి 9.8 జీపీఏ సాధించారని పాఠశాల కరస్పాండెంట్ లతా రాజు తెలిపారు.

బోధన్ టౌన్: పదో తరగతి ఫలితాల్లో బోధన్ పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి సత్తా చాటారు. పట్టణంలోని విజయ సాయి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సీహెచ్ కీర్తన, సీహెచ్ మహిమ చౌదరి, వై.మేరీ అశ్విత, ఎ.శ్రీష, బి.వైష్ణవి, ఎ.ధనుంజయ్, ఎ. హరికృష్ణ, ఎం. లక్ష్మీకాంత్, లోకేష్ పటేల్, బి. మణిచంద్ర, కె. సత్యనాయారణ, హరిగోపాల్ 10 జీపీఏ సాధించారని ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, మేనేజర్ చక్రవర్తి తెలిపారు. రాకాసీపేట్‌లోని వంశీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం. సాత్విక, కె. సహస్ర, టి. సాత్విక, పోల రితిక, జి. లక్ష్మీనీలిమ, బి. సౌజన్య, టి. సుమిత్, అక్షయ్ 10 జీపీఏ సాధించారని పాఠశాల కరస్పాండెంట్ విజయ్‌కుమార్, డైరెక్టర్ పద్మజ తెలిపారు. పట్టణంలోని మాతృశ్రీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సమన్విత, శ్రావణి, మాదాహత్ ఆఫ్రీన్, సమీయా ముంతాజ్, ప్రణవి, సాయి సకృతి, లక్ష్మినారాయణ రెడ్డి, ఫహద్ అహ్మద్ 10 జీపీఏ సాధించారని పాఠశాల కరస్పాండెంట్ దిగంబర్‌రావు తెలిపారు. పట్టణంలోని ఇందూర్ ఉన్నత పాఠశాలకు చెందిన జె. స్నేహ10/10, 9.8 సాధించిన వారిలో దుర్గాభవాని, పూజ వేదాంత్, రామ్ చరణ్ ఉన్నారని కరస్పాండెంట్ కోడాలి కిశోర్‌కుమార్ అన్నారు. పట్టణంలోని ప్రజ్ఞ ఉన్నత పాఠశాలకు చెందిన జాగృతి, మానసా రెడ్డి, నక్షత్ర, సింధుప్రియ, ఉదయ్ కిరణ్ 10 జీపీఏ సాధించారని పాఠశాల కరస్పాండెంట్ చౌడా రెడ్డి తెలిపారు.


కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థులను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, సిబ్బంది

బాల్కొండ: మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. విద్యార్థులను ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, డైరెక్టర్లు భాను చందర్, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో 96.6 శాతం..


రమ్య


అభ్యుదయ

ఎడపల్లి: మండలంలో పదోతరగతి ఫలితాల్లో 96.6 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలకు చెందిన నితీష, రమ్య 10 జీపీఏ, జ్యోతిరావు పూలే బీసీ బాలుర పాఠశాల విద్యార్థి అభ్యుదయ 10 జీపీఏ సాధించారు. జైతాపూర్, పోచారం, ఠాణాకలాన్, ప్రభుత్వ ఎడపల్లి ఉర్దూ మీడియం స్కూల్, తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే బాలుర పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి.

రెంజల్‌లో 98 శాతం ఉత్తీర్ణత

విద్యార్థుల ప్రతిభ


ప్రశాంత్


రచన

బాల్కొండ: ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రశాంత్, రచన, తాడూరి కార్తికేయ 10 జీపీఏ సాధించారు. బాల్కొండ మండలంలో 99.26, వన్నెల్(బి), కిసాన్‌నగర్, చిట్టాపూర్, మైనార్టీ పాఠశాల, ఎంజేపీటీ, కేజీబీవీ, మోడల్ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సొన్న హర్షిక 10 జీపీఏ సాధించింది. మెండోరా మండల పరిధిలోని ఎస్సారెస్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 95.23 ఉత్తీర్ణత సాధించగా, వెల్కటూర్, సావెల్, బుస్సాపూర్, మెండోరా, కేజీబీవీ, టీఎస్ఆర్ఈఎస్ బాలుర, బాలికల, సాంఘిక సంక్షేమ గురుకుల, లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.

కమ్మర్‌పల్లిలో 96.4 శాతం..


ఫైజాన్


వైష్ణవి

కమ్మర్‌పల్లి: మండలంలో పదో తరగతి ఫలితాల్లో 96.4 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కమ్మర్‌పల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఫైజాన్, విజ్ఞానజ్యోతి హైస్కూల్ విద్యార్థి వైష్ణవి 10 జీపీఏ సాధించారు. మిసిమి హైస్కూల్‌లో పి. మణివర్ధన్, ఎం.రుషిక, శ్రీవిద్యా సాయి హైస్కూల్‌కు చెందిన వి. శర్వాణి, ఎస్. శ్రీనిధి, పి. హర్షిత్ 9.8 జీపీఏ సాధించారు.

బోధన్‌లో..

బోధన్‌రూరల్: ఉమ్మడి బోధన్ మండలంలో ప్రైవేటు పాఠశాలలు పదో తరగతి ఫలితాల్లో 94.52 శాతం, ప్రభుత్వ పాఠశాలలు 84.5 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇన్‌చార్జి ఎంఈవో నాగనాథ్ తెలిపారు. అమ్దాపూర్ కేజీబీవీ, ఏరాజ్‌పల్లిలోని జడ్పీహెచ్ఎస్, కొప్పర్గలోని ఎంపీహెచ్ఎస్ పాఠశాల వంద శాతం ఉత్తీర్ణ సాధించాయి. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 96.18 శాతం ఉత్తీర్ణత సాధించారు. అమ్దాపూర్ కేజీబీవీ వంద శాతం ఉత్తీర్ణత సాధించింది. సాలూర మహాత్మా జ్యోతి బాపులే ప్రభుత్వ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో పి. గౌతమి, పి. హర్ష శ్రీ, డి. అపర్ణ 10జీపీఏ సాధించారు.


పి గౌతమి


పి హర్ష శ్రీ

పదిలో 94 శాతం ఉత్తీర్ణత

పెర్కిట్: మండలంలో 94 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈవో రాజ గంగారం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి 21 మంది పది జీపీఏ సాధించగా ప్రైవేటు పాఠశాలల నుంచి 15 మంది పది జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎంఈవో రాజ గంగారం, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు అభినందించారు.

నవీపేటలో..


నబిల నిషాత్ (బాలికల పాఠశాల)


జి మహితి (స్కాలర్స్ హైస్కూల్)

నవీపేట: మండలంలో పదోతరగతి ఫలితాల్లో 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో గణేశ్‌రావు తెలిపారు. నాళేశ్వర్, బినోల ప్రభుత్వ ఉన్నత పాఠశాలు వంద శాతం ఉత్తీర్ణత సాధించిననట్లు పేర్కొన్నారు. నవీపేట బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన నబిల నిషాత్, ముబాషిర నాజ్‌లు 10జీపీఏ, స్కాలర్స్ హైస్కూల్‌కు చెందిన జి.మహితి, కె. వర్షిణి 10 జీపీఏ సాధించారు.

ఆర్మూర్‌లో..

ఆర్మూర్: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 9.8 జీపీఏ సాధించిన మహతితో పాటు 9.5 జీపీఏ సాధించిన నలుగురు విద్యార్థులు శ్రీవల్లి, స్పందన, కీర్తన, మహీరానాజ్‌లను ప్రధానోపాధ్యాయురాలు వనజ అభినందించారు. విద్య హైస్కూల్‌లో శకురా అంజుం 9.5, ఇక్రఫాతిమా, షారికా 9.3 జీపీఏ, ప్రవీణ్, జవాద్ 9.2 జీపీఏ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్లు ప్రవీణ్ పవార్, గోపికృష్ణ తెలిపారు. శ్రీచంద్ర హైస్కూల్‌లో చౌటి గోపిచంద్ 10, చట్ల శ్రీనిధి 9.8, హెలు 9.8, ధన్‌పాల్, శ్రీనిజ, హరిణి, మహన్విత, వర్షిత్ 9.7 జీపీఏ సాధించారు.


ఆర్మూర్‌లో విద్యార్థినిని అభినందిస్తున్న హెచ్‌ఎం

ప్రైవేటుకు దీటుగా..

పెర్కిట్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఆర్మూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రైవేట్‌కు దీటుగా పదికి పది జీపీఏ సాధించారు. పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు పది జీపీఏ సాధించారని ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.


వేదశ్రీ


సయ్యద్ అహ్మద్

మాక్లూర్‌లో

మాక్లూర్: పదో తరగతి ఫలితాల్లో మండల వ్యాప్తంగా 99.22 శాతం ఉత్తీర్ణత వచ్చినట్లు ఎంఈవో రాజ్‌గంగారెడ్డి తెలిపారు. దాస్‌నగర్‌లోని శ్రీచంద్రటెక్నో పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు.

భీమ్‌గల్‌లో..

భీమ్‌గల్: మండలంలోని 22 పాఠశాలకు 19 పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. 755 మంది విద్యార్థులకు 747 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

వేల్పూర్‌లో..

వేల్పూర్: వేల్పూర్ హైస్కూలుకు చెందిన నితీష, మోతె హైస్కూలుకు చెందిన రామకృష్ణ 10 జీపీఏ సాధించారు. మండలంలోని వేల్పూర్, మోతె, అంక్సాపూర్, కుకునూర్, లక్కోర, రామన్నపేట్, పచ్చలనడ్కుడ, కేజీబీవీలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. మోతెలో 10 జీపీఏ, 9.8, 9.7 జీపీఏ సాధించిన విద్యార్థులను హెచ్‌ఎం గణేశ్, ఉపాధ్యాయులు అభినందించారు.


రామకృష్ణను అభినందిస్తున్న హెచ్‌ఎం

కోటగిరి ఉమ్మడి మండలంలో..

రుద్రూర్: కోటగిరి ఉమ్మడి మండలంలో మూడు హైస్కూళ్లు వందశాతం ఫలితాలు సాధించాయి. పొతంగల్ మండలం సుంకిని హైస్కూల్, కోటగిరి మండలం మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, యశశ్రీ స్కూల్ వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. కోటగిరి మైనారిటీ పాఠశాలకు చెందిన షేక్ సోహిబుద్దీన్ 9.2, సుంకిని స్కూల్‌లో నక్షత్ర 8.7, కోటగిరి హైస్కూల్‌లో ద్రావిడ్, వసీయా 9.2 జీపీఏ, కేజీబీవీలో బి. శ్రావణి 9.3 జీపీఏ, పొతంగల్ స్కూల్‌లో ఎం .నవనీత 9.5 సాధించారు. మండలంలో 90.5శాతం ఉత్తీర్ణత వచ్చింది.

రుద్రూర్‌లో 91.9 శాతం..

మండలంలో పదో తరగతి ఫలితాల్లో 91.9 శాతం ఉత్తీర్ణత వచ్చినట్లు ఎంఈవో శాంతకుమారి తెలిపారు. మోడల్ స్కూల్‌లో డి. రక్షిత 9.5, కేజీబీవీలో ఎం, హర్షిత, బి.జమున 9.8 జీపీఏ, రుద్రూర్ బాలికల పాఠశాలలో మామిడి నేహ 9 జీపీఏ సాధించారు.


అక్షిత

రెంజల్: పదో తరగతి ఫలితాల్లో మండలంలో 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో గణేశ్‌రావు తెలిపారు. ఆదర్శ పాఠశాలకు చెందిన ముగ్గురు, మైనార్టీ గురుకుల పాఠశాలకు చెందిన ఒకరు 9.7 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారని వివరించారు.

వర్నిలో 66 శాతం..

వర్ని: మండలంలో 66 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో శాంతకుమారి తెలిపారు. చందూర్ మండలంలో 72 శాతం ఉత్తీర్ణత సాధించగా, మోస్రా మండలంలో 89 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు.

మెరిసిన ప్రభుత్వ విద్యార్థులు


ఆకృతి (తొండాకూర్)


తేజగౌడ్ (డొంకేశ్వర్)

డొంకేశ్వర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు మంచి ఫలితాలు రాబట్టాయి. డొంకేశ్వర్ స్కూల్‌లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించగా, ముగ్గురు విద్యార్థులు 10జీపీఏ సాధించారు. తొండాకూర్ స్కూల్‌లో 99 శాతం మంది పాస్ కాగా, విద్యార్థిని ఆకృతి 10జీపీఏ మార్కులు సాధించింది. బీసీ గురుకుల పాఠశాలలో 10 మంది 10జీపీఏ సాధించారు.

నందిపేటలో

నందిపేట్: మండలంలో 99.5 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. తల్వేదకు చెందిన డి. శ్రీజ, కె. తేజస్విని, కృష్ణ, బి. విష్ణువర్ధన్, వెల్మల్‌లో టి శ్రీనిత, ఎం. ఆకాంక్ష, అయిలాపూర్‌లో కె సాయి కిరణ్, ఎండీ న్యూమన్ 10 జీపీఏ సాధించారు.

మళ్లీ గెలిపిస్తే మరిన్ని పరిశ్రమలు తెస్తా..

- బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్

డొంకేశ్వర్/ నందిపేట్: పార్లమెంట్ ఎన్నికల్లో తనను మరోసారి ఎంపీగా గెలిపిస్తే పసుపు బోర్డును సాధించినట్లే జిల్లాకు మరిన్ని పరిశ్రమలు తెస్తానని బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం డొంకేశ్వర్, నందిపేట్ మండల కేంద్రాల్లో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, మళ్లీ ఆ పార్టీకి ఓటేసి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డికి తన పార్టీలోనే శత్రువులు ఉన్నారని, ఆయన్ను జైలుకు పంపేలా దొంగ వీడియోలు మార్ఫింగ్ చేయిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ. కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిలు డ్రగ్గిస్టులని ఆరోపించారు. ప్రచారాల్లో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పాలపు రాజు, కంచెట్టి గంగాధర్, పార్టీ డొంకేశ్వర్ మండల అధ్యక్షుడు పోతుగంటి సురేందర్, జిల్లా కార్యదర్శి సంజీవ్, ఆరె గంగాధర్, చిన్నారెడ్డి, సాగర్, మురళీధర్, సుమన్, జితేందదర్, రాష్ట్ర నాయకుడు పల్లె గంగారెడ్డి, నందిపేట్ మండల అధ్యక్షుడు భూతం సాయరెడ్డి, ఆరుట్ల రమేశ్, వీరేశం, నాగసురేష్, నర్సాగౌడ్, శేఖర్‌రెడ్డి, చిన్నారెడ్డి పాల్గొన్నారు.


డొంకేశ్వర్‌లో మాట్లాడుతున్న ధర్మపురి అర్వింద్

బీజేపీని గెలిపించాలి

బోధన్ రూరల్/ బాల్కొండ/ ఆర్మూర్: ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డీ మోహన్‌రెడ్డి అన్నారు. బోధన్ మండలంలోని ఏరాజ్ పల్లి, అమ్దాపూర్, ఊట్‌పల్లిలో కార్నర్ మీటింగ్ నిర్వహించి ఉపాధి హామీ కార్మికుల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో శ్రీధర్, మనోహర్, ప్రవీణ్ పాల్గొన్నారు. బాల్కొండ మండలంలోని బోదెపల్లి, చిట్టాపూర్‌లో బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. పార్టీ రాష్ట్ర నాయకుడు మల్లికార్జున్‌రెడ్డి, నిమ్మల శ్రీనివాస్, అంబటి నవీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కేంద్రంలో అవినీతి రహిత పాలన కోసం బీజేపీకి ఓటు వేసి ఎంపీగా ధర్మపురి అర్వింద్‌ను గెలిపించాలని మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ జీవీ నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. ఆర్మూర్ పట్టణంలోని 19వ వార్డులోని మహాలక్ష్మి కాలనీలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు ఉన్నారు.


ఏరాజ్‌పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్ రెడ్డి

రైతులకు అవగాహన

బాల్కొండ: రైతులకు నాణ్యమైన విత్తనాలపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని భీంగల్ డివిజన్ ఏడీఏ మల్లయ్య అన్నారు. ముప్కాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఏర్పాటు చేసిన భీంగల్ డివిజన్ వ్యవసాయ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విత్తనాలు కొనుగోలు చేసిన సమయంలో రశీదు తీసుకోవాలని రైతులకు సూచించాలన్నారు. డివిజన్ ఏవోలు మహేందర్‌రెడ్డి, రాజుకుమార్, లావణ్య, మాలిక్, నర్సయ్య, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

నియామకపత్రం అందజేత

బోధన్: మండలంలోని అమ్దాపూర్‌కు చెందిన సాయి సుభాష్ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నియోజకవర్గ చైర్మన్‌గా నియామకమయ్యారు. ఆ కౌన్సిల్ జాతీయ చైర్మన్ కొప్పుల విజయకుమార్ జారీ చేసిన నియామకపత్రాన్ని మంగళవారం పట్టణ కేంద్రంలో కౌన్సిల్ జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్, సౌత్ ఇండియా చైర్మన్ డాక్టర్ గంప హనుమా గౌడ్, రాష్ట్ర డైరెక్టర్ మాలేపు నారాయణ నియామక పత్రాన్ని సుభాష్‌కు అందించారు. కృష్ణ ప్రసాద్, శ్రావణి, సుశీల, నసీరుద్దీన్ పాల్గొన్నారు.

కంట్రోలర్ సమయస్ఫూర్తి..

రుద్రూర్: ఆర్టీసీ బస్టాండ్ కంట్రోలర్ సమయస్ఫూర్తిగా వ్యవహరించడంతో పోయిందనుకున్న బ్యాగు దొరికింది. పిట్లంకు చెందిన ఓ మహిళ తన కుటుంబ సభ్యులతో పొతంగల్ వెళ్లడానికి బాన్సువాడలో బోధన్ బస్సు ఎక్కింది. రుద్రూర్‌కి రాగానే ఓ బ్యాగు బస్సులోనే మరిచి హడావుడిగా దిగిపోయింది. బ్యాగు కనిపించకపోవడంతో బస్టాండ్‌లో ఏడుస్తూ కూర్చోవడంతో కంట్రోలర్ అన్వర్ ఖాన్ వారి వద్దకు వెళ్లి విషయాన్ని తెలుసుకుని సముదాయించారు. అంతకు ముందే బోధన్ వెళ్లిన బస్సు కండక్టర్ భాగ్యలక్ష్మికి ఫోన్ చేసి బాధితుల సమస్యను వినిపించారు. మార్గమధ్యలోనే బస్సుని నిలిపివేసి బ్యాగును గుర్తించారు. కండక్టర్ తిరుగు ప్రయాణంలో కంట్రోలర్‌కు బ్యాగును ఇచ్చారు. దీంతో బాధితులు ఆర్టీసి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ మాటిస్తే గ్యారంటీగా అమలు చేస్తుంది

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి

రెంజల్/ ఎడపల్లి: కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాటిస్తే గ్యారంటీగా అమలు చేస్తుందని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. రెంజల్, ఎడపల్లి మండలాల కేంద్రాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారాల్లో మాట్లాడారు. తనను గెలిపిస్తే బోధన్‌లోని చక్కెర ఫ్యాక్టరీని తెరిపించి పూర్వ వైభవం తీసుకువస్తానని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీల మాటలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కోరారు. అనంతరం ఎడపల్లిలో కాంగ్రెస్‌లో చేరిన మాజీ ప్రజాప్రతినిధులు, ప్యాక్స్ డైరెక్టర్లు, మైనారిటీ నాయకులు, వివిధ పార్టీల నాయకులకు ఆయన కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రచారాల్లో నాయకులు తాహెర్, మొబిన్‌ఖాన్, ధనుంజయ్, నాగభూషణంరెడ్డి, సాయరెడ్డి, సాయిబాబా గౌడ్, రాములు, మర్ల రమేశ్, ఇందిరారెడ్డి, కవిత, సవిత, లక్ష్మి, ఎడపల్లిలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్‌హందాన్, మాజీ ఎమ్మెల్సీ నర్సారెడ్డి, శ్రీనివాస్‌రావు, రజిత, నగేశ్‌రెడ్డి ఉన్నారు.


రెంజల్‌లో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

గడప గడపకు ప్రచారం

బోధన్/ బోధన్‌టౌన్/ మాక్లూర్: కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతుగా మంగళవారం సాలూర మండలంలోని ఖాజాపూర్‌గ్రామంలో పార్టీ నాయకులు గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు మందర్న రవి, నాయకులు అల్లె రమేశ్, శ్రీనివాస్‌రావు, అనిల్, శంకర్, నరేందర్, చిద్ర రాములు, లస్మన్న, రమేశ్ పాల్గొన్నారు. బోధన్ పట్టణంలోని 28, 29 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పట్టణ అధ్యక్షుడు పాషా మొయినొద్దీన్, కౌన్సిలర్ శరత్‌రెడ్డి, నవీన్, దాము, శంకర్ పాల్గొన్నారు. మాక్లూర్ మండలంలోని మదన్‌పల్లి, ఒడ్యాట్‌పల్లి, ముత్యంపల్లి, అమ్రాద్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం పలువురు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు రవిప్రకాశ్, గంగాధర్‌గౌడ్, దేగ పోశెట్టి, ఎనుగంటి శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు, బూరోల్ల అశోక్, దయాకర్‌రావు, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

మాలల మద్దతు కాంగ్రెస్ పార్టీకే..



ఆర్మూర్: కాంగ్రెస్ పార్టీ దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో మాలల మద్దతు కాంగ్రెస్ పార్టీకే నని మాల సంఘాల జేఏసీ అధ్యక్షుడు అంగరి ప్రదీప్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి ఆర్మూర్ నియోజకవర్గ కన్వీనర్ ముగా ప్రభాకర్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ శెట్పల్లి నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అర్గుల్ సురేష్‌తో కలిసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీకి రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విలేకరుల సమావేశంలో పింజ పెద్ద భోజన్న, అబ్బి ప్రగతి కుమార్, కిరణ్ అనుపాల్, కండె కిరణ్, కొంతం పూర్ణ చందర్, సుంకరి నర్సయ్య, గంట గోపి తదితరులు పాల్గొన్నారు.